అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి

- మరోసారి మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి
- ఎన్నికలొచ్చినప్పుడు గంగిరెద్దుల్లా కాంగ్రెస్ నాయకులు వస్తరు
- వారికి ఏ ఊరు, ఏ తండా ఎక్కడ ఉంటదో తెలుసా..?
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి

విజ్ఞానపురి కాలనీలో నిర్వహించిన కాలనీ వాసుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, నవంబర్ 1 : తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని విజ్ఞానపురి కాలనీలో జరిగిన కాలనీవాసుల ఆత్మీయ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేశానని, ధైర్యంగా మీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నానని తెలిపారు. మేము వేసిన రోడ్లలో తిరుగుతూ అభివృద్ధి చేసిన పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నడుస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందుతూ ఏర్పాటు చేసిన గ్రౌండ్లలోనే సభలు నిర్వహిస్తూ కొన్ని పార్టీల నాయకులు ఎం చేశారని అడుగుతున్నారని విమర్శించారు. ఎన్నికలు, వర్షాలు, కరోనాతో ఇబ్బందులు పడ్డ నియోజకవర్గానికి వేల కోట్లతో అభివృద్ధి చేశానని, అభివృద్ధి కొనసాగలాంటే మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. వర్షాలు వచ్చినప్పుడు, కరోనాతో ప్రజలు ఇబ్బందులు పడ్డప్పుడు కానరాని నేతలంతా నేడు ఎన్నికలు రాగానే ప్రజల ముందుకు వస్తున్నారని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆడబిడ్డలాగా ఆదరిస్తున్నారని, మీ మేలు ఎప్పటికి మరిచిపోననన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్ సమగ్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషితో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, కార్పొరేటర్లు సిద్దల బీరప్ప, భూపాల్‌రెడ్డి, కామేశ్ రెడ్డి, నర్సింహారెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కాలనీవాసులు

ప్రతిపక్షాలను ప్రజలు నమ్మరు

కందుకూరు, నవంబర్ 1 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలను ప్రజలు నమ్మరని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం అగర్‌మియగూడ, అన్నోజిగూడ గ్రామాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించిన అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 70ఏండ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ ఎన్నికల్లో ఒక్క సారి తమకు అవకాశం కల్పించాలంటూ ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ రెండు పార్టీల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించాలరని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, బూసరమోని రాము, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గోపి రెడ్డి విజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డెపల్లి రేవంత్ రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, మీడియా సెల్ కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, గుయ్యని సామయ్య, ఉప సర్పంచ్‌లు ఆదీబ్, కొండల్‌రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, గుణేశ్, మహేందర్‌రెడ్డి, జైపాల్, మల్లేశ్, జంగారెడ్డి, యాదయ్య, రహీం, సురేందర్‌రెడ్డి, ఐలయ్య, మల్లేశ్, దేవేందర్, గండు నర్సింహ, ఎగ్గిడి గణేశ్, కృష్ణ, లక్ష్మయ్య, యాదవరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి తెలిపారు. అన్నోజిగూడ గామంలో సర్పంచ్ కాకి ఇందిరమ్మ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్‌తో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకి రాములు, డాక్టర్ జంగయ్య, గొర్రెంకల రామకృష్ణ, హనుమంత్ యాదవ్, మాజీ డైరెక్టర్ పారిజాతం, సురుసాని సుదర్శన్‌రెడ్డి, దేశం కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా ఆకులమైలారం, సాయిరెడ్డి గూడ, దన్నారం, గ్రామాల్లో ఆయా గ్రామాల ఇన్‌చార్జీలు పీఏసీఎస్ చైర్మన్ చంద్రవేఖర్, సర్పంచ్‌లు గొరిగె కళమ్మ రాజు, అంజయ్య, తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, దేవర శెట్టి నందీశ్వర్, డైరెక్టర్ పాండు, శ్రీదేవి శేఖర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను నమ్మితే పదేండ్లు వెనక్కి..

ఆర్కేపురం, నవంబర్ 1 : మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి సబితాఇంద్రారెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్ తెలిపారు. మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని గెలిపించాలంటూ బుధవారం సరూర్‌నగర్ డివిజన్, ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఈస్ట్‌యాదవ్‌నగర్, యాదవ్‌నగర్, అల్కాపురిలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారోజు రామాచారి, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, వీరమళ్ల రామ్‌నర్సింహ, సాజీద్, పటేల్ సునీతారెడ్డి, లిక్కి ఊర్మిళారెడ్డి, వల్లూరి రమేశ్, సిద్దగోని వెంకటేశ్, జగన్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, జగిని రమేశ్, మారంపల్లి దేవేందర్, మారం సుజాతారెడ్డి, పబ్బు శ్రీనివాస్, పబ్బు శేఖర్, దుబ్బాక శేఖర్, పరీద్ పాషా, బాలుశ్రీ, జాహెద్, జగన్, రమేశ్ కుర్మ, బండారి మల్లేశ్, మహేశ్, బోయిని మహేందర్‌యాదవ్, బేర బాలకిషన్, లోకసాని కొండల్‌రెడ్డి, పారుపల్లి దయాకర్‌రెడ్డి, ఇంటూరి అంకిరెడ్డి తదితరులు ఉన్నారు.

మహేశ్వరంలో మంత్రి గెలుపు ఖాయం

మహేశ్వరం, నవంబర్ 1: మహేశ్వరంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, ఎన్‌డీతండా ఎన్నికల ఇన్‌చార్జి సయ్యద్ ఆదిల్ అలీ తెలిపారు. బుధవారం ఎన్‌డీతండా, దయాల గుండు తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మెగావత్ రాజునాయక్, మోతిలాల్ నాయక్, నియోజకవర్గం ఎస్టీసెల్ అధ్యక్షుడు లచ్చానాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు అంగోతు గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ రవి నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువత చూపు బీఆర్ఎస్ వైపు

ఆర్కేపురం, నవంబర్ 1 : యువత చూపు బీఆర్ఎస్ వైపు ఉందని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-1,2లకు చెందిన 100 యువకులు నాగేశ్, అరవింద్‌శర్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో పదేండ్లలో ఊహించని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అర్బన్ ప్రాంతంతో పాటు రూరల్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. యువతకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, బీఆర్ఎస్‌తోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. యువకులు ప్రతిపక్ష పార్టీల మాటలను నమ్మి మెసపోవద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లు వేస్తే రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, యువతకు మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు. పార్టీని నమ్ముకొని ఉన్నవారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, పటేల్ సునీతారెడ్డి, కంచర్ల శేఖర్, పగడాల ఎల్లన్న, జాహెద్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో పెండ్యాల నాగేశ్, మురుకుంట్ల అరవింద్‌శర్మ

అగర్‌మియగూడ గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి

అన్నోగూడలో.. మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి

ఈస్ట్‌యాదవ్‌నగర్ కాలనీలో.. పెండ్యాల నాగేశ్, తదితరలు

సరూర్‌నగర్‌లో ప్రాచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎన్‌డీ తండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

పద్మశాలి దసరా మేళాను విజయవంతం చేయాలి

ఆర్కేపురం, నవంబర్ 1 : పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో హరిణ వనస్థలి డీర్ పార్కులో ఆదివారం నిర్వహించనున్న 21వ పద్మశాలి దసరా మేళాను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ మహిళా అధ్యక్షురాలు రావిరాల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎల్.రమణ, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, మేయర్ సుధారాణి, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉమాశ్రీనివాస్, గౌరవ అధ్యక్షురాలు చెరిపల్లి వర్ణలీల, చిక్క భారతమ్మ, గర్దాసు చంద్రకళ, పేరాల సుజాత, గుత్తి పూర్ణిమ, రెబ్బ సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

దసరా మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రావిరాల సంధ్యారాణి తదితరులు